# వాసంతి నిర్ణయం

పొండ్రంకి సుబ్రమణ్యం




శారద స్వయానా మా మేనత్త కూతురు. వయసులో ఏడాది చిన్న. అందచందాలలో ఎంతో మిన్న కళకళ లాడే గుండ్రటి ముఖం.

నవ్వినప్పుడల్లా నున్నటి బుగ్గలు మరింత మనువుదేలి, విందుదనాన్ని చిలిపిదనాన్ని చిమ్ముతాయి. పరువపు పొంగులోని పసిమి సొగసుని ద్విగుణీకృతం చేసి ఆమె అందాన్ని ఇనుమడింపజేస్తూ ఎదుటివారి హృదయాలలో వలపుల ఊయలను ఊపుతుంది. విందు పున్నమిలోని చంద్రబింబంలా మారి, చివరి వరకూ చెరగని జ్ఞాపకంగా నిలిచిపోతుంది. అయితే నాకు తెలిసినంతవరకూ, నన్ను నిత్యమూ లాలించి, ఇంద్రలోకంలోకి తీసుకుపోయే అందం, ఆమె పెదవులలో వుంది, ఆ పెదవులమధ్య చిందులాడే చిరుహాసంలో ఉంది. ఆమె అందరిలా గబ్బున, చటుక్కున ఎన్నడూ నవ్వదు. ఆమె నవ్వేముందు, కనులముందు కమలములువిడివడతాయి. ఎర్రటి పూరేకులు మృదువుగా మౌనంగా విచ్చుకొని, జీవితంలోని సౌందర్యాన్ని హృదయాంతరాళంలో నింపుతాయి. ఆమె అధరముల మధ్య శోభిల్లే అందాన్ని చూడటమంటే— దీపశిఖపై నిలుచుని దిగంతాలలోకి దూసుకుపోతున్నంత ఉద్వేగపూరితమైన అనుభూతి కలుగుతుంది.

నాలో అణువణువూ ఇనుమడించే సౌందర్యారాధనను, హృదయ తపనను అర్థం చేసుకోకుండా, శారద నన్ను పెళ్లి చేసుకోనని నిష్కర్షగా చెప్పడం విని హతాశుణ్నయాను. బాధను దాచుకోలేక సరాసరి శారద గదిలోకి ప్రవేశించాను. నిలువుటద్దం ముందు వయ్యారంగా, విల్లులా వంగి నుదుట తిలకం దిద్దుకుంటూన్న శారద, నేను వెనుక నిల్చోవడం చూచి చిన్నగా నవ్వింది. అందమైన పెదవులు పసందుగా విడివడ్డాయి. నా చూపులు ఆమె పెదవుల మధ్య చిక్కుబడి బయటపడేందుకు కొన్ని క్షణాలు పట్టాయి. ఆమె నిదానంగా వెనుతిరిగి, పొడవైన త్రాచువంటి జడను చేతిలోకి తీసుకొని, చిలిపిగా ఆడిస్తూ,

"అదేమిటి బావా! అలా నిలుచున్నావు? వచ్చి కూర్చో!" అంది. ఆమె మాటలలో కానవచ్చే నిదానం నాలోని అగ్నిపర్వతాన్ని ప్రజ్వరిల్లేటట్లు చేసింది. "నాలో నువ్వు చూపిన తక్కువేమిటో చెపితే, విని ఆనందపరవశుణ్నయి వెళ్ళిపోతాను."

ఆమె మళ్ళీ నవ్వింది ఆమె నవ్వులు నిప్పురవ్వలై నాపై కురవడం ఆమె గమనించినట్లు లేదు. "నీలో నాకు నచ్చనిదేమైనా ఉందా బావా ?"

"మరి ?"

"ఎంత సర్ది చెప్పుకోవాలనుకున్నా, నిన్ను పెళ్ళి చేసుకునేందుకు మనసు ఒప్పడం లేదన్నాను..."

"అదే అడుగుతున్నాను, ఎందుకని?"

ఆమె మాట్లాడలేదు. మౌనంగా దగ్గరకు వచ్చి, నేను ఎదురుచూడని విధంగా నా జుట్టులోకి వ్రేళ్ళని పోనిచ్చి, నా చెంపలను మృదువుగా నిమిరింది. అవమాన భారం అధికమై కళ్ళలోకి కన్నీరు దూసుకువచ్చింది.

"నువ్వు నాకంటే ఒక ఏడాది పెద్దవాడివి కావచ్చు, కాని నువ్వు నా చూపులో ఎదగలేదు బావా! నువ్వు తెలివిగలవాడివి. మంచితనం కూడావుంది. అయినా నిన్ను భర్తగాస్వీకరించలేను. నా నిర్ణయం నిన్ను బాధపెడితే నన్ను క్షమించు !"

ఆ మాటలు విన్న తరువాత అక్కడ నిలవలేకపోయాను

ఆ తర్వాత శారద పెళ్ళి జరిగిపోయింది. పెళ్ళయి అయిదేళ్ళవుతున్నాయి. నాకూ పెళ్ళయిపోయి మూడేళ్ళవుతున్నాయి.

సంసార సాగరాన్ని మఖవాహినిగా మార్చాలన్న ప్రయత్నంలో మునకలు తేలుతూ కా

దాంపత్యంలో లీనమయ్యాను. ఆమె ఇద్దరు బిడ్డలకు తల్లయి బిడ్డల పెంపకంలో, భర్త సాంగత్యంలో మునిగిపోయింది. మా ఇద్దరి మధ్యా కలిగిన ఎడబాటు శారీరకమైనదేగానీ మానసికమైనది కాదని నిరూపించేందుకు కాబోలు, ప్రతి పండక్కి గ్రీటింగు కార్డు పంపించడం మానేది కాదు. ఆమె అభిమానానికి మనసు కరిగిపోయేది. వివాహితుడనయి ఓ పిల్లాడికి తండ్రినయిన తరవాత ఆమె యందు నేనెప్పుడూ శ్రద్ధాసక్తులు చూపించలేదు. ఇంతకూ ఆమె ఉంటున్నది ఎంతో దూరం కాదు. ఆమె పంపించే గ్రీటింగు కార్డులో అందమైన ఆమె చేతి వ్రాతలో ముద్దులొలికే పెదవుల కదలికలు కనిపించేవి. కాని ఆమె తరచు నా స్మృతికి వస్తే, ఆ అభిమానం మరుక్షణాన ఆవిరై పోయేది. ఆమె చిరునవ్వుల పలకరింపు, పకపకల పలకరింపు కొత్త రంగులు కలిపినా యేమోనని గ్రీటింగు కార్డులను అప్పుడప్పుడు పరీక్షిస్తూ ఉండేవాణ్ణి. ఆ స్నేహం, ఆ అభిమానం గతజలసేతుబంధనమన్న గ్రాహ్యం కలిగినప్పుడు మనసు నిప్పుల్లో నలిగిపోయేది. ఆమెపైన ఆనాడు కలిగిన కోపం ఈనాడు తగ్గిపోయింది. ఇంకా చెప్పాలంటే తొలగిపోయిందనాలి. అయితే ఒక కోరిక మాత్రం అంతరంగంలో బలంగా నాటుకుపోయింది. చిన్నప్పటి లేత కొమ్మ పెరిగి పెద్దదయి వటవృక్షంగా మారినట్లు, ఆ కోరిక నాలో క్రమంగా పెరుగుతూ, మౌనంగా భగ్గుమని చీలుస్తూ బయటకు వచ్చే ఓ విశ్వరూపంలా మారింది. ఆమె పెదవుల మధ్య చిందులాడే ఆ చిక్కటి చిరునవ్వును ఒక్కసారి— ఒకే ఒకసారి ఎదురు మాడని విధంగా చెదరగొట్టి చిన్నాభిన్నం చేయాలన్నదే ఆ కోరిక! ఈ కోరికలో కసి ఉండవచ్చు. అమానుషత్వం ఉండవచ్చు, కాని ఇది ఒక్కటే నా అహాన్ని శాంతపరుస్తుంది. నాలో గూడుకట్టుకొని ఉన్న ఓటమి మనస్తత్వాన్ని పారద్రోలుతుంది. కాని ఎలా? ఆమెలో నిబిడీకృతమై ఉన్న ఆత్మవిశ్వాసం ముందు నా కోరిక కరిగి ఆవిరైపోతుందేమో!

అనుకున్నవన్నీ జీవితంలో జరగవు. అంటే- దీని అర్థం? అనుకున్నవి అన్నీ కాకపోయినా కొన్నయినా జీవితంలో జరగవచ్చునుమాట. నా విషయంలో ఖరాఖండిగా జరిగింది.

ఒకనాడు పొరుగూరి స్నేహితుల్ని మా ఊరు చూపించడానికి వెళ్లినప్పుడు, ఊరి చివరన విశాలంగా వ్యాపించి ఉన్న పార్కులోకి ప్రవేశించాను. పార్కు మధ్యలో మా ఊరికి గర్వకారణమైన నాగకన్య శిలా విగ్రహాన్ని వాళ్ళకు చూపించి పక్కకు చూసేసరికి, శారద భర్త ఓ అందమైన అమ్మాయితో భుజాలు ఒరుసుకుంటూ, నవ్వుతూ ఓ చెట్టు క్రింద కూర్చొని ఉండటం నా కళ్ళబడింది. అంతే! మరుక్షణం నా భుజాన వేలాడుతున్న ఆటోమేటిక్ జపాన్ కేమరా క్లిక్కుమంది. ఫొటో తీసి దాచాను భద్రంగా.

*    *    *

ఒకనాడు తీరిక చేసుకొని, తీవిగా ముస్తాబయి శారద ముందు నవ్వుతూ సాక్షాత్కరించాను. ఆమె నన్ను చూసి, కళ్ళను పెద్దవి చేసి, ఆశ్చర్యంతో చూస్తుండిపోయింది. ఓసారి బరువుగా ఊపిరి విడిచి, "నువ్వా బావా! నన్ను మరచిపోయావనుకున్నాను!" ప్రాణం వచ్చిన ప్రతిమలా కదలుతూ నావైపు వచ్చింది. కొన్ని క్షణాలు ఆమెవేపు తేరిపార చూశాను. ఇద్దరు బిడ్డలకు తల్లి అయిన తరవాత కూడా ఆమెలో సౌందర్యం తగ్గలేదు. దానికి మారుగా- సంపూర్ణారోగ్యంతో ఆమె మేని మెరుగుదేరింది. పూరేకులవలె

## వయసొచ్చినవాళ్ళ పండుగ!

జపానులో జనవరి 15న వయసొచ్చినవారి పండుగ జరుపుతారు. ఆ రోజున 20 సంవత్సరములు వయస్సు నిండిన వారు మంచి దుస్తులు ధరించి యీ ఉత్సవానికు హాజరవుతారు. జపాను దేశంలో 12 జాతీయ శలవు దినాల్లో యిది కూడా ఒకటి. మైనర్ తీరి మేజర్ అయిన వారిని అధికారకంగా ఆ రోజున అభినందిస్తారు. అప్పటి నుండి తమ జీవన మార్గాన్ని నిర్ణయించుకొనవలసినట్టు భావిస్తారు. ప్రస్తుతం జపానులో 20 సంవత్సరములు నిండిన వారికి ఎన్నికలలో ఓటు చేసే హక్కుతోపాటు, పొగ, మద్యం త్రాగేందుకు, తల్లి తండ్రుల అనుమతి లేకుండా వివాహం చేసుకొనేందుకు హక్కు లభిస్తుంది. ఈ సంవత్సరం యీ హక్కు పొందిన 15 80,000 మందిలో 8,10,000మంది పురుషులు 7,70,000 మంది స్త్రీలు వున్నారు.

విచ్చుకునే పెదవుల బరువుదనంలోని చిక్కదనం అధికమైంది. చేతులు పైకెత్తి హృదయ పూర్వకంగా నన్నాహ్వానించింది. ఆమె చిరునవ్వు- అందానికి, ఆనందానికి ప్రతిరూపంగా మెరిసే ఆ చిరునవ్వు, నా మాటల ఈటెల ధాటికి చిన్నాభిన్నమవబోతూంది.

"నిన్ను చూసి పోవడానికి వచ్చాను. అదే సమయాన నీకు ఓ మంచివేసి పోవడానికి వచ్చాను." నా చిరునవ్వుల నడుమనుండి నిప్పురవ్వలు దూసుకుపోయి ఆమెపై కురవడం నాకు తెలుస్తూనే ఉంది. ఆమెకు బాధ కలగవచ్చు. మరి నా కోరిక తీరేదెలా? నా అహం శాంతపడేదెప్పుడు? ఆనాడు నేను నెగ్గలేదన్నది. ఈనాడు ఆమె కూడా నెగ్గలేదన్నది నిరూపించేదెలా? శారద మెల్లగా నడిచి వచ్చి నా కళ్ళలోకి తేరిపార చూసింది. బంతి పువ్వుల్లో ఇంకిపోయే చంద్రకిరణాలు ఆమె నయనాలలో మెరిసేయి. మరి నా కళ్ళలో ఆమె కేమి కనిపించిందో?

"ముందు కూర్చో బావా!" నేను కూర్చోలేదు. ఆమెవేపు చూస్తూనే నిలుచున్నాను.

"ఏమిటి బావా అంటున్నావు?" ఈసారి చిరుహాసం చేశాను. చిరుహాసం చేస్తున్నట్టే— కత్తిని పొత్తికడుపులోకి పొడిచినట్టు, ఫొటోను ఆమె చేతిలో ఉంచాను. మౌనం రాక్షస తరంగంలా ముంచుకువచ్చి ఆమెను ముంచేస్తుందని నాకు తెలుసు. ఆమెను చూస్తూ చిరునవ్వు దొంతరను దాగ్గిస్తూ దూరంగా జరిగి కూర్చున్నాను.

గాఢ విస్మయం, తీక్షణమైన వేదన ఆమె ముఖంలో చోటు చేసుకున్నాయి.

"ముందువచ్చి కూర్చో బావా!" నేను మౌనంగా వెళ్ళి సోఫాలో కూర్చున్నాను. ఆమె నాకు ఎదురుగా వచ్చి కూర్చుంది. కొన్ని క్షణాలు నా ముఖంలోకి లోతుగా చూస్తూ కూర్చుంది. ఆ తరవాత ఏమనుకుందో ఏమో! చటుక్కున లోపలికి వెళ్ళి నారింజరసం తీసుకు వచ్చి ఇచ్చింది. ఆమె అలా తడబడటం— ఆమె ముఖం అలా మాడడం నేనెన్నడూ చూడలేదు. ఆమెకున్న ఆత్మవిశ్వాసం ఎటువంటిదో నాకు తెలుసు. ఓసారి చేతిలోని పేపరు వెనక దాచుకొని, "ఐ యామ్ సారీ శారూ! ఈసారి పరీక్షలో పోయావు" అని సీరియస్‌గా ముఖం పెట్టి అన్నాను. ఇటువంటి వార్త విన్నంతనే చాలామంది అమ్మాయిలు కళ్ళనీరు నింపుకుంటారు. కుర్రకాయలకయితే

## ధర్మపథం

# మంథర మేలే చేసిందా?

— బులుసు వేంకటరమణయ్య

పాండవుల వనవాసానికి శకుని కారణమైనట్లే రాముని వనవాసానికి మంథర ముఖ్య కారకురాలని అందరూ ఆమెను నిందిస్తారు. కైక మనస్సు మంచిదే అయినా మంథర ఆమె మనస్సును విరిచివేసినదని అంటారు. ప్రజలు ఇలా అనుకున్నా దేవతలు మాత్రం మంథర మహోపకారం చేసిందని ఆమెను అభినందిస్తారు. దీనికి కారణం ఉన్నది

రావణుడు మొదలైన రాక్షసుల బాధలు పడలేక దేవతలు బ్రహ్మతో సహా శ్రీమన్నారాయణుని దర్శించి తమ కష్టాలు మొరపెట్టుకొన్నారు. ఆయన, దశరథుని పుత్రుడైన రామునిగా జన్మించి రావణాదులను సంహరించగలనని చెప్పి, వారికి కొంత ఊరట కలిగించి పంపివేశాడు. తాను చెప్పినట్లే శ్రీహరి మహా బలశాలి అయిన రాముడుగా అవతరించాడు.

రాముడు పట్టాభిషిక్తుడై రాజ్యం పాలిస్తూ వుంటే వనానికి పోవడం, అక్కడ దుష్ట రాక్షసులను సంహరించడం, మారీచుని మోసం, సీతాపహరణ మూలంగా రావణ, కుంభకర్ణాదుల వధ జరగడానికి అవకాశం ఉండదు అవతార ప్రయోజనమూ నెరవేరదు. అందువల్ల రాముని పట్టాభిషేకం జరగకూడదు. దానికై దేవతలు తగిన ఉపాయం ఆలోచించవలసి వచ్చింది. వారు బాగా ఆలోచించి కైకదాసి అయిన మంథరలో సరస్వతీ దేవిని ఆవహింపజేశారు. ఆమె మూలంగా కైక మనస్సు మార్చించి రాముని పట్టాభిషేక భంగానికీ, వనవాసానికీ తగిన పరిస్థితులు కల్పించారు.

మంథర, తలి వలన రాముని పట్టాభిషేక ప్రయత్నాలను తెలిసికొని, దానిని జరగకుండా చేయదలచి, ఆ వృత్తాంతాన్ని కైకకు చెప్పింది. రాముని పట్టాభిషేక వృత్తాంతం విని కైక పరమానంద భరితురాలైంది. "నీవూ, నీ కొడుకూ, కౌసల్యకూ, రాముడికీ దాస్యం చెయ్యడం ఆనందంగా ఉన్నదా ?!" అని మనస్సు మార్చివేసింది. పట్టాభిషేకం జరగకుండా చెయ్యడానికి, వెనుకటి వరాలు రెండూ కోరవలెననీ, ఆయన తల ఊపే వరకూ పట్టుదల విడవవద్దనీ గట్టిగా చెప్పింది ఆ వరాలవల్ల రామునికి రాజ్యభ్రంశమూ, వనవాసమూ సంభవించాయి. రాముని వనవాసం రావణ వధకు దారితీసింది.

ప్రజల దృష్టిలో మంథర చెడ్డదే కావచ్చు. కాని దేవతలు సంకల్పించిన రావణ వధకు ఆమె కైకకు చేసిన హితోపదేశం అమోఘంగా పనిచేసింది

ప్రజా క్షేమం దృష్ట్యా పర్యాలోచన చేస్తే, మంథర మేలే చేసిందని చెప్పవలసి ఉన్నది ★

---

ముఖం విరబడిపోతుంది. కాని శారద అలా చేయలేదు. "సర్వాలేదు బావా! వచ్చే ఏడాది బాగా ప్రయత్నిస్తాను. అయినా నా నెంబరుని మరోసారి వెరిఫై చేయాలి" అని నిదానంగా అంది. కాని నేడు శారద స్థితి ఎలాగుంది ?

"బావా!" నేను తలెత్తి చూశాను.

"నన్ను హింసపెట్టాలని ఎప్పుడు బావా నిర్ణయించుకున్నావు?" ఆశ్చర్యంగా చూశాను.

"నేను ఆ నాడే విన్నవించుకున్నాను- నీపైన అభిమానంలేకకాదు నిన్ను కాదన్నది- నా చూపులో నువ్వు చిన్నవాడివిగా కనిపిస్తున్నావన్నాను. అంతే! చిన్నవాడివిగా కనిపించడమనేది వయసులో కాదు-రూపంలో! ఏ ఆడది కూడా తనకంటే చిన్నవాడుగా కనిపించే మగవాణ్ణి పెళ్ళి చేసుకోదు. నేనుచెప్పే దాంట్లో నిజం వుందా లేదానని మీ ఆవిడను అడుగు తెలుస్తుంది."

"ముందు ఫోటో గురించి చెప్పు. మీ భర్తగారి గురించి చెప్పు."

"చెప్తాను. మొదట ఆ అమ్మాయి ఎవరో చూశావా?"

ఉలిక్కిపడ్డాను.చటుక్కునఆమెచేతిమండి

## వాసంతి నిర్ణయం

ఫోటోను లాక్కొని పరీక్షగా చూశాను. ఆ అమ్మాయిని నే నెక్కడో చూసినట్లు జ్ఞాపకం కాని పోల్చుకోలేక పోయాను

"ఒక్రప్రాయంలో చూసి వుంటావు. మా పెదనాన్న కూతురు. వాసంతి! జీవితంలో వసంతమున్నదే తెలియని వాసంతి "

"వాసంతా!" ఆశ్చర్యంగా అన్నాను వాసంతి! కళ్ళు కనిపించని వాసంతి! కడుపు దేవినట్లయింది.

"వాసంతి ఎక్కడుందో తెలుసా? మా యింట్లోనే. కూతురు పరిస్థితిని చూడలేక కళ్ళున్న మా పెదనాన్న హృదయ భారంతో చనిపోయారు. అప్పటినుంచీ వాసంతి మా యింట్లోనే ఉంటూంది. అందమైనది- ఆరోగ్యమైనది, కాని కళ్ళు లేనిది!"

నాకు మాటలు కరువయాయి. కళ్ళు చెమ్మగిల్లాయి. కళ్ళే కనిపించని ఓఅమ్మాయి కళ్ళను పొడవడానికి బయలుదేరాను! గురి ఒకరిపైన- దెబ్బ మరొకరిపైన! నా పైన నాకే కోపం కలిగింది!

"బావా !" ఆగాను.

"నువ్వు ఓ ముఖ్యమైన సందేహాన్ని తీర్చుకోకుండానే వెళి పోతున్నావు." ప్రశ్నార్థకంగా చూశాను.

"ముందు ఈ పళ్ళరసం పుచ్చుకో!" గడగడా త్రాగేశాను

"వాసంతి మావారి ఒడిలో తలపెట్టుకుని నవ్వుతూ ఆయన ముఖాన్ని ఎందుకు నిమరాలి?"

అవునుసుమా! అడగడమే మర్చిపోయాను.

"వాసంతికి నేను తప్ప మరెవ్వరూలేరు. కేవలం నన్ను మాత్రంనమ్ముకొని ఉంటే భరోసాగా జీవితం గడపగలదని నాకునమ్మకం లేదు. జీవితంలో ఆమెకు అధికారపూర్వకమైన స్థానం వుండాలి. ఆ స్థానాన్ని మా యింట్లోనే కల్పించాను "

అర్థరహితంగా చూశాను.

"వాసంతి మావారి రెండవ భార్య!"

నేనిక నిల్వలేదు.

చకచకా బయటకు నడిచాను. రివ్వున వీచినగాలి నా కళ్ళలో గుప్పెడు ధూళి విసిరి పోయింది.